ఈనాడు
ఆంధ్రప్రదేశ్
తాజా వార్తలు

# జీవనయోగ్యం కాని బెంగళూరు!



బెంగళూరు: భారత సిలికాన్ వ్యాలీగా, హరిత నగరంగా పేరొందిన బెంగళూరు ఐదేళ్లలో జీవించేందుకు వీలుకాని స్థితిలోకి మారనుందని భారత విజ్ఞానశాస్త్రాల సంస్థ(ఐఐఎస్‌సీ) అధ్యయనం హెచ్చరించింది. ఐఐఎస్‌సీ అధ్యయనం ప్రకారం.. గత 40 ఏళ్లలో బెంగళూరులో ప్రమాదకర స్థాయిలో నిర్మాణాలు చోటుచేసుకున్నాయి. 525 శాతం వృద్ధి సాధించింది. బెంగళూరులోని వృక్షసంతతిలో 78 శాతం క్షీణించింది. జలవనరులు 79శాతం నాశనమయ్యాయి. పట్టణీకరణ కారణంగా చెరువులు, చెట్లు కనుమరుగైపోయాయి. ఆర్థిక బూమ్ గత రెండు దశాబ్దాల్లో నగరాన్ని చాలామేర ధ్వంసం చేసింది. గత 25 ఏళ్లలో నగర జనాభా 40లక్షల నుంచి కోటికిపైగా చేరింది. పిచ్చిగా, అర్థంలేని రీతిలో సాగిన అభివృద్ధి విపరిణామాలు భవిష్యత్తులో హానికరంగా మారనున్నాయని ఐఐఎస్‌సీ సెంటర్ ఫర్ ఎకలాజికల్ స్టడీస్‌కు చెందిన ప్రొఫెసర్ టీవీరామచంద్ర హెచ్చరించారు. నగర క్షీణతకు బెంగళూరు అభివృద్ధి ప్రాధికార సంస్థ(బీడీఏ)నే పలువురు తప్పుపడుతున్నారు. జనసమ్మర్థాన్ని తగ్గించకపోతే మూల్యం తప్పదని ఐఐఎస్‌సీ అధ్యయనం స్పష్టం చేసింది.